## క్లుప్తంగా

### చేనేత ఐక్య వేదికలో ఇద్దరికి కీలక పదవులు


కొంగరి నారాయణ


రావిరాల శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్: తెలంగాణ చేనేత ఐక్య వేదికలో మిర్యాలగూడకు చెందిన ఇద్దరికి కీలక పదవులు దక్కాయి. బుధవారం హైదరాబాద్‌లో సంఘం కార్యాలయంలో ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ప్రకటించారు. చేనేత ఐక్య వేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మున్సిపాలిటీ పరిధిలోని నందిపాడుకు చెందిన కొంకరి నారాయణను, వేదిక రాష్ట్ర విభాగం ఇన్‌చార్జిగా మున్సిపాలిటీలోని శాంతినగర్‌కు చెందిన రావిరాల శ్రీనివాస్‌ను నియమిస్తూ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న రమేష్‌నాయక్

చందంపేట: మండలంలోని పొగిళ్ల గ్రామంలో నూతనంగా చేపట్టిన తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ రూ.1,00,116 విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంలో తను భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వేల్పుల గోవింద్‌యాదవ్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం ఉండాలి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారి జానయ్య

హాలియా: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి జానయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామ కాలనీకి చెందిన ప్రజలకు ఎల్‌పీజీ గ్యాస్ సిలెండర్లు లీకేజ్ అయి ప్రమాదాలు సంభవించ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఎక్కడైన అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే 101కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### బెల్టు షాపులో మద్యం స్వాధీనం

రామగిరి(నల్లగొండ): బెల్టు షాపులో మద్యం అమ్ముతుండగా తిప్పర్తి పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో గంట నాగరాజు కిరాణ షాపులో 43 క్వాటర్ విస్కీ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు డి.రాజు తెలిపారు.

### బంగారు యజ్ఞోపవీతం బహూకరణ


పూజాల్లో పాల్గొన్న శ్రీనివాసరావు, అనురాధ దంపతులు

హుజూర్‌నగర్: పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారికి హుజూర్‌నగర్‌కు చెందిన నారపరాజు శ్రీనివాసరావు –అనురాధ దంపతులు బుధవారం రూ.లక్ష విలువ గల బంగారు యజ్ఞోపవీతాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అనువంశికంగా సీతారాముల కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

### సీపీఎం నాయకుల ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, ఊర ఎల్లయ్య, సతీష్, వెంకన్న, జానకమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. రాములోరి కల్యాణం

- ఊరూర శ్రీరామ నవమి వేడుకలు
- కల్యాణోత్సవానికి తరలి వచ్చిన ప్రజాప్రతినిధులు, భక్తులు



మిర్యాలగూడ టౌన్ : రెడ్డి కాలనీలో అమ్మవారి తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు, కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


పెద్దవూరలో..


మిర్యాలగూడ టౌన్ : కల్యాణాన్ని తిలకిస్తున్న రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు


మిర్యాలగూడ టౌన్ : హనుమాన్‌పేటలో..


హాలియాలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాయకులు


హాలియాలో రాములోరి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, నాయకులు


హాలియా : పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి


నాగార్జునసాగర్ : హిల్‌కాలనీలో..


చింతపల్లి సాయిబాబా ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు


త్రిపురారంలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


నిడమనూరులో కల్యాణ వేడుకను హాజరైన భక్తులు


తిరుమలగిరిసాగర్ : కొంపల్లిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి


దేవరకొండ : రాములోరి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్ తదితరులు


దేవరకొండ: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


కొండమల్లేపల్లి: కల్యాణోత్సవంలో పాల్గొన్న జానారెడ్డి


కొండమల్లేపల్లి: గన్యనాయక్‌తండాలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

హాలియా: హాలియా మున్సిపాలిటీలోని సీతారామ చంద్రస్వామి ఆలయ అర్చకులు పిఠాపురం వెంకటాచార్యులు, అబ్రంపూడి రమణశర్మ ఆధ్వర్యంలో రాములోరి కల్యాణ ఘనంగా నిర్వహించారు. కల్యాణమహోత్సవం సందర్భంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, ఆలయ చైర్మన్ మోహన్‌రావు, కుకుడాల ఆంజనేయులు, మందా నరేందర్‌రెడ్డి, చిన రాములు, చంద్రశేఖర్, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, సుధాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మాధవరం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**'మిర్యాలగూడ'లో..**

మిర్యాలగూడ టౌన్: శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా బుధవరం మిర్యాలగూడ పట్టణంలోని పలుచోట్ల, మండల వ్యాప్తంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని రెడ్డికాలనీలో జరిగిన కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి–లక్ష్మి దంపతులు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి–మాధవి దంపతులు హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాదూరి ఇంద్రసేనారెడ్డి, బొజ్జ మోహన్‌రెడ్డి, బండారు నర్సింహ, పండిత్‌రెడ్డి, పుట్ట దయాకర్‌రెడ్డి, గౌరు దయాకర్, కందగట్ల అశోక్, స్థానిక కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి, మందడి రవీందర్‌రెడ్డి, పోదిల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గుంటి జనార్దన్, ఉత్సవ కమిటీ సభ్యులు మన్నెం పెద్ద వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, గాయం వీరారెడ్డి, మన్నెం లింగారెడ్డి, బండ లింగారెడ్డి, శ్రీసాయిదత్తా ఆశ్రమంలో గుండా శ్రీనివాస్, ప్రతాప్, నరేందర, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, వెంకన్న, అంజి, విక్రం, సత్తి తదితరులు పాల్గొన్నారు.

**చిల్లాపురం గ్రామంలో..**

మిర్యాలగూడ: శ్రీరామనవమి వేడుకలను మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి వెంకటేష్ భక్తులకు అన్నదానం నిర్వహించారు.

**గుర్రంపోడు మండలంలో..**

పెద్దవూర: గుర్రంపోడు మండలంలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిట్టగూడెంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి రవికుమార్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చైర్మన్ సూదిని జైపాల్‌రెడ్డి, నాయకులు మారెడ్డి లక్ష్మారెడ్డి, కమతం జగదీష్, కిరణ్‌కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, మురళి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

**సాగర్‌లో..**

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ, పైలాన్ కాలనీల్లోని ఆలయాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. హిల్‌కాలనీలో భక్తులకు అన్నదానం చేశారు.

**త్రిపురారంలో..**

త్రిపురారం: శ్రీరామ నవమి వేడుకలను బుధవారం త్రిపురారం మండల వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి కల్యాణం జరిపారు. పలు గ్రామాల్లో అన్నదానం చేశారు. పలు గ్రామాల్లో ఉత్సవ మూర్తులను ఊరేగించారు.

**నిడమనూరు మండలంలో..**

నిడమనూరు: శ్రీరామ నవమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో రామాలయాల వద్ద బుధవారం శ్రీసీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేసి, తీర్థ ప్రసాదాలు అందించారు.

**తిరుమలగిరిసాగర్ మండలంలో..**

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు, కొంపల్లిలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, శిల్గాపురం గ్రామంలో జరిగిన కల్యాణంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. శిల్గాపురంలో అన్నదానం చేశారు.

**అడవిదేవులపల్లి మండలంలో..**

అడవిదేవులపల్లి: శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మండల వ్యాప్తంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

దేవరకొండ: శ్రీరామ నవమి వేడుకలను బుధవారం దేవరకొండ మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయం, పాత రామాలయం, ఖిలా బజారులోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో రాములోరి కల్యాణోత్సవాన్ని ఆయా దేవాలయ కమిటీలు వైభవంగా నిర్వహించాయి. ఆయా కార్యక్రమాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నాయకులు నల్లగాసు జాన్‌యాదవ్, జాల నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, పున్న వెంకటేశ్వర్లు, గాజుల ఆంజనేయులు, గాజుల రాజేష్, వనం జగదీష్, దూదిపాళ్ల వేణుధర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి మండలంలో...**

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లిలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే కొండమల్లేపల్లి మండలం గన్యనాయక్‌తండాలో నిర్వహించి శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా చోట్ల భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి, యుగంధర్‌రెడ్డి, నీల లక్ష్మయ్య, గంధం సురేష్, అందుగుల లింగయ్య, మంగ్యనాయక్, వరికుప్పల పాండు, శంకర్‌గౌడ్, ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీపీ దూదిపాల రేఖరెడ్డి, వేణుధర్‌రెడ్డి, ఎంప సిరాజ్‌ఖాన్, జాల నర్సింహారెడ్డి, జానుయాదవ్, సిరందాసు కృష్ణయ్య, బిక్కునాయక్, కిన్నెర హరికృష్ణ, కుంభం శ్రీనివాస్‌గౌడ్, గంధం సురేష్, ఎంపిటిసి జగన్, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దఅడిశర్లపల్లి మండలంలో..**

పెద్దఅడిశర్లపల్లి: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం మండల వ్యాప్తంగా రాములోరి కళ్యాణం నిర్వహించారు. పీఏపల్లి మండల కేంద్రంలో జెడ్పీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణిపవిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**డిండి మండలంలో..**

డిండి: డిండిలోని శ్రీచెన్నకేశవ ఆలయం, టి.గౌరారంతోపాటు గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు అజయ్‌శర్మ, ఎంపీటీసీ ఏటి.రాధిక కృష్ణ,కేశవులు, గాదె కుమారస్వామి, హైమావతి, కాసం రామస్వామి లలితమ్మ దంపతులు, శివాజీ, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, వెంకటేష్, సురేష్, విజయ్, దినేష్, వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, మధన్‌మోహన్, శ్రీదేవి, పద్మ, అన్నపూర్ణ, కుమారి, అనిత, లావణ్య, సుధా, అమృత, లక్ష్మీ, అనసూయమ్మ పాల్గొన్నారు.

**చందంపేట మండలంలో..**

చందంపేట: మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని వైభవంగా న్విహించారు. గోసుల శివ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లయ్య, సర్పంచ్ గోసుల గిరి, తిరుపతయ్య, శ్రీశైలం, శేఖర్, నగేష్, నర్సింహ, మాజీ కొండల్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి మండలంలో..**

చింతపల్లి: మండల కేంద్రంలోని సాయి మందిరంతో పాటు వెంకటంపేట, నెల్వపల్లి, కుర్మేడు, మాల్ వెంకటేశ్వరనగర్‌లలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.


పెద్దఅడిశర్లపల్లి : పూజల్లో పాల్గొన్న జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శోభారాణిపవిరెడ్డి తదితరులు


డిండి : కల్యాణంలో పాల్గొన్న భక్తులు


దేవరకొండ : పాతరామాలయంలో..


తిరుమలగిరిసాగర్ : ప్రత్యేక వేషధారణలో చిన్నారులు

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ పరిధి గల 11 కేవీ ఫీడర్ కింద 33 కేవీ ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి 11 కేవీ ఇండస్ట్రియల్, నేషనల్ హైవే పక్కన 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ప్రకాశ్‌నగర్, బాపూజీనగర్ కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

### ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మిర్యాలగూడ టౌన్: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషితం ఆహారం తిని మృతి చెందిన ఆరో తరగతి విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురుకులాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రశాంత్ కుటుంబానికి రూ.50లక్షల వరకు ఎక్స్‌గ్రేషియాను చెల్లించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.

### బావోజీ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి: రమావత్ లచ్చీరాం బావోజీ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలం కోల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మంత్రియతండాకు చెందిన లచ్చీరాం బావోజీ గుండెపోటుతో మరణించారు. దీంతో బుధవారం బావోజీ మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జానియాదవ్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీటీసీ రమావత్ జగన్నాయక్, రమావత్ రవినాయక్, మాడ్గుల యాదగిరి, రమావత్ లాలునాయక్, భాస్కర్‌నాయక్, జేమ్లానాయక్ పాల్గొన్నారు.

### మాదిగల మద్దతు కాంగ్రెస్‌కే

మిర్యాలగూడ: తెలంగాణలో మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని మిర్యాలగూడ మాజీ జెడ్పీటీసీ దోసపాటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలమూరు జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన భరోసా మరువలేనిదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి

పాలకవీడు: హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి, మేళ్లచెరువు, పాలకవీడు మండలాల్లో పోడు భూములు సాగు చేస్తున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. అనేక ఏళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి పట్టాలు అందజేయాలన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేదని ఆరోపించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నల్లగొండ టూటౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు పని చేయాలని బీజేపీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు కంకనాల నాగిరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శక్తి కేంద్రం, పట్టణ కమిటీ సభ్యులు, వివిధమోర్చాల అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ పట్టణ పరిధిలో అత్యధిక ఓట్లు పోలయిన బూత్‌తో ఆ బూత్ అధ్యక్షుడికి సొంతంగా రూ.50 వేలు ఇస్తానని ప్రకటించారు. సమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిల్ల కాశమ్మ, నాయకులు పెరిక మునికుమార్, ఏరుకొండ హరి, బాబా, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు.. ఐక్యతకు ప్రతీకలు

- మాజీ మంత్రి జానారెడ్డి


పెద్దవూర : కల్యాణంలో భాగంగా పూజలు చేస్తున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి


పెద్దవూర: పండుగలు.. సంస్కృతి, సంప్రదాయాలకు, ఐక్యతకు ప్రతీకలని, అలాంటి పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పెద్దవూర, గర్నెకుంట, చింతపల్లిస్టేజీ, వెల్మగూడెం గ్రామాలలోని శ్రీకోదండ రామాలయాల్లో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకల్లో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంట్రాక్టర్ అండ్ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డీవీఎస్.రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు టి.చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, కాటేపల్లి వెంకటయ్య, ఊరె వెంకన్న, కర్నాటి మునిరెడ్డి, గాలి సైదిరెడ్డి, ముత్యాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నడ్డి ఆంజనేయులు, కిషన్, మల్లి, వెంకట్ పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

పెద్దవూర: మండలంలోని పిన్నవూర గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా చేపట్టిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కాంగ్రెస్ యువజన నాయకుడు బొడ్డు వెంకట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయబోయిన నాగరాజు, బైరెడ్డి లింగారెడ్డి, ఎలిజాల శ్రీను, నాయిని సత్యనారాయణ, నడ్డి శంకర్, బొనిగ మదన్, సుధాకర్, వెంకటయ్య, వినోద్, లోకేష్, హోసన్న, హేమాద్రి, బద్రి పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

## వైభవంగా కంకాళమ్మ జాతర


ప్రత్యేక అలంకరణలో కంకాళమ్మ తల్లి


అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

పెద్దవూర: మండలంలోని రామన్నగూడెంలో గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే కంకాళమ్మ తల్లి జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతరకు జిల్లానుంచే కాక మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి లారీలు, టూరిస్టు బస్సులు, ఆటోలలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గిరిజన భక్తులు దేవతలకు బెల్లం, రొట్టెలు, పరమాన్నం నైవేద్యంగా సమర్పించి యాగాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వేకువజామున దేవతకు దున్నపోతులు, యాటలను బలిచ్చే కార్యక్రమం జరగనుంది.